శనివారం 05 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell : 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





ఎటువంటి అపచారం జరగలేదు.. వదంతులను నమ్మకండి: టీటీడీ 2లో



అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన కేజ్రీవాల్.. ఆప్ నేత ఇంట్లోకి మకాం 2లో



హర్యానాలో నేడే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్.. ఈ నెల 8న ఫలితాలు 3లో



మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు... ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి భద్రతా సమావేశం..! 3లో

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..

# మారనున్న హైదరాబాద్ రూపు రేఖలు!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4:** హైదరాబాద్ మహానగరంలో మార్పు మార్క్.. మూసీ ప్రక్షాళన ప్రతిష్టాకంగా చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం, కేబీఆర్ పార్క్ చుట్టూ రోడ్ల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అండర్ పాస్, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి అనమతి ఇస్తూ జీవో జారీ చేసింది. మరోవైపు స్పోర్ట్స్ పాలసీపై కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరింత ఫోకస్ పెంచారు. కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు లైన్ క్లియర్ అయింది. కేబీఆర్ పార్క్ చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ ఆమోదం తెలిపింది. కెబిఆర్ పార్క్ ఎంట్రన్స్ నుండి.. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, రోడ్ 45, ఫిలింనగర్, అగ్రసేన్ మహారాజ్ విగ్రహం, బసవతారకం లవైపు అండర్ పాస్ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపడుతారు. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధి చేపట్టనున్నారు. తొలి దశలో 421 కోట్లతో ప్యాకేజీ-1లో జూబ్లిహిల్స్ చెక్ పోస్ట్..కేబీఆర్ పార్క్ ఎంట్రెన్స్ దగ్గర జంక్షన్లను అభివృద్ధి చేస్తారు. యూసఫ్‌గూడ వైపు నుంచి రోడ్డు నెం.45 జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్లను నిర్మిస్తారు. కేబీఆర్ ఎంట్రెన్స్ ముగ్ధ జంక్షన్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వరకు 2 లేన్ల అండర్‌పాస్ నిర్మిస్తారు. పంజాగుట్ట వైపు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మూడు లేన్ల ఫ్లైఓవర్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ నుంచి పంజాగుట్ట వైపు మూడు లేన్ల అండర్ పాస్ ఏర్పాటు చేస్తారు. 405కోట్లతో ప్యాకేజీ-2లో.. రోడ్ నెం.45 జంక్షన్‌ను అభివృద్ధి చేస్తారు. రెండో దశలో రోడ్ నెంబర్ 45, ఫిల్మ్ నగర్ జంక్షన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్-45 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ ఫిలింనగర్ జంక్షన్ 1, అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్ నెం.45 జంక్షన్ వరకు 2 లైన్ల అండర్‌పాస్ అభివృద్ధి చేస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు మహారాజా అగ్రసేన్ జంక్షన్ 1. క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుంచి ఫిలింనగర్ జంక్షన్ వరకు అండర్ పాస్ నిర్మిస్తారు. ఫిలింనగర్ జంక్షన్ నుంచి రోడ్ నెంబర్-12 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ 1. కేబీఆర్ పార్కు నుంచి అగ్రసేన్ జంక్షన్ వరకు రెండు లైన్ల అండర్ పాస్ అభివృద్ధి చేస్తారు. అగ్రసేన్ జంక్షన్ నుంచి రోడ్డు నెంబర్-10 వరకు రెండు లైన్ల ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చేశాయి. ఇన పనుల వేగవంతమే తరువాయి. అండర్ పాస్ ఫ్లై ఓవర్లు ,రేడియల్ రోడ్లతో కేబీఆర్ ఏరియా రూపురేఖలు ఇక మరో లెవల్‌గా మారనున్నాయి.

## గ్రేటర్‌లో 4 మేయర్ స్థానాలను పరిశీలిస్తున్నాం

### మంత్రి కోమటిరెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4: హైదరాబాద్ మహానగర జనాభా కోటిన్నర దాటిందని జీహెచ్‌ఎంసీని నాలుగు మేయర్లుగా విభజించి ఎన్నికలకు వెళ్లే అంశం పరిశీలనలో ఉందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అసోచామ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమిట్‌లో కోమటిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో హైదరాబాద్ మహానగర రూపు రేఖలు మారిపోతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.దాదాపు 30వేల కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సాయం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. మరో రెండు నెలల్లో రీజినల్ రింగు రోడ్డుకు టెండర్లు పిలుస్తామని తెలిపారు. మూసీ సుందరీకరణకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసిందని, దీనివల్ల రంగారెడ్డి, హైదరాబాద్, నల్గొండ జిల్లావాసులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. మూసీ కంటే విషపూరితమైన సబర్మతిని ప్రక్షాళన చేసి మంచినీరు ప్రవహించే విధంగా మార్చారన్నారు.

### నామినేటెడ్ పదవులు,

## సర్పంచ్ ఎన్నికలపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

### మంత్రి కోమటిరెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 4: ఎలాంటి రాజకీయ నేపథ్యంలో లేని ఓ బీసీ బిడ్డకు రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు దక్కడం కేవలం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యం అవుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు దక్కుతుంది అనడానికి తానే ఓ ఉదాహరణ అన్నారు. పీసీసీ సారథి హెూదాలో తొలిసారి సొంత జిల్లా నిజామాబాద్ కు వచ్చిన సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పలువురు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు హాజరైన ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పీసీసీ చీఫ్ అవుతానని తాను కలలో కూడా ఊహించలేదని కానీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జు ఖర్గే, ప్రియాంక గాంధీ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారని అన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానన్నారు. 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో 90-100 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని,15 ఎంపీ స్థానాలు గెలుచుకుని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని ఏదైనా విషయంలో చివరి వరకు నాయకుల మధ్య పోటీ ఉన్నా హైకమండ్ నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పని చేస్తామన్నారు. మధుయాష్కీ గౌడ్ తనకు పెద్దన్నలాంటి వారన్నారు. రాజకీయంగా డీ.శ్రీనివాస్ తో తనకు విభేదాలు ఉన్నా ఆయన నాకు రాజకీయంగా గురువు అని, తనకు పదవి వచ్చిన సమయంలో ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరం అన్నారు.

## దొడ్డు వడ్లకు కూడా రూ. 500 బోనస్ చెల్లించాలి

### రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ డిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4: రైతులు పండించిన దొడ్డు వడ్లకు కూడా రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించడంపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు అంటున్న ముఖ్యమంత్రికి రైతులకు రైతు భరోసాకి, దొడ్డు వడ్ల బోనస్‌కు పైసలు లేవా అని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది రైతులకు పంగనామాలు పెడతామంటే ఊరుకోం. వానాకాలం సీజన్ పూర్తవుతున్న రైతుభరోసా ఊసేలేదు. మీ ముడుపుల మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఉంటయ్? రైతులకు ఇచ్చేందుకు డబ్బులు లేవా? అని నిలదీశారు. ఇప్పటికైనా అవినీతి ఆలోచనలు మానేసి%ూ%రైతులకిచ్చిన హామీలపై దృష్టి పెట్టు. రైతు రుణమాఫీ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.



## బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌తో మల్లారెడ్డి భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4:** బీఆర్‌ఎస్ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పనిలేదు. తన వినూత్న స్పీచులతో సోషల్ మీడియాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అంతేకాదు.. రాజకీయ బహిరంగ సభల్లో తనదైన శైలిలో డాన్సులు చేసి బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంలో ముందుండేవారు. తాజాగా.. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో మల్లారెడ్డి భేటీ అయ్యారు. మల్లారెడ్డి మనుమరాలి వివాహానికి ఆహ్వానించేందుకు శుక్రవారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతులతో కలిసి మల్లారెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా వెడ్డింగ్ కార్డు ఇచ్చి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో పోస్టు చేశారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి మల్లారెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే.

## అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి..

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం.. పాలనలో పూర్తిగా విఫలమైందని, రికార్డ్ స్థాయిలో అప్పులు చేస్తూ.. గ్యారెంటీలు గాలికి వదిలేసిందని కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ హామీలు ఇలాగే ఉంటాయని, తెలంగాణలో రికార్డ్ స్థాయిలో అప్పులతో "ఖాతా ఖట్ పథకాలు" అమలు చేస్తున్నారని చెబుతూ.. అప్పుల లెక్కలపై ట్విట్టర్ వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. దీనిపై తెలంగాణలో కాంగ్రెస్ దాని విఫల ప్రభుత్వం రికార్డు స్థాయిలో అప్పులు చేసి, ఏ గ్యారెంటీలు కూడా అమలు చేయలేదని అన్నారు. డిసెంబర్ 2023లో అధికారం చేపట్టినప్పటి నుండి మార్కెట్ రుణాల ద్వారా రూ.72,000 కోట్లు తీసుకున్నారని, 2024లో ఆర్బీఐ మార్కెట్ రుణాల పథకం ద్వారా రూ.7400 కోట్ల కంటే ఎక్కువ నిధులు సమీకరించబడ్డాయని వివరించారు. ఇలా రికార్డు స్థాయిలో రుణాలు తీసుకున్నప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శలు చేశారు. డిసెంబర్ 2023 నుండి 1 అక్టోబర్ 2024 వరకు ఖర్చు చేసిన నిధులు, సేకరించిన రుణాలపై కాంగ్రెస్ శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రేపు మళ్లీ ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి... ఎందుకంటే..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4: సీఎం రేవంత్ రెడ్డి రేపు 6న ఢిల్లీకి వెళ్లనున్నారు. హెూంశాఖ మంత్రి అమిత్ షా ను కలిసి, వరద నష్టం వివరాలను సమర్పించి, కేంద్రం ప్రకటించిన అతితక్కువ వరద సహాయంపై మరోసారి పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలు తీరని నష్టాలను మిగిల్చాయి. వరద నష్టాన్ని అంచనావేయడానికి రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రితోపాటు, కేంద్ర ప్రత్యేక బృందం పర్యటించింది. మరోవైపు ఏపీలో కూడా వర్షాలు, వరదల వలన భారీ నష్టాలు సంభవించాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు ఎన్డీఆర్ఎఫ్ వరద సాయం కింద కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా రూ. 1500 కోట్లు తక్షణ సాయం ప్రకటించారు. కానీ వాస్తవంగా తెలంగాణకు అతి తక్కువగా రూ. 421 కోట్లు మాత్రమే కేంద్రం నిధులు విడుదల చేసింది. తెలంగాణలో వరద నష్టం రూ.10 వేల కోట్లకు పైగా లెక్క తేలగా.. కేంద్రం మాత్రం అరకొర సహాయం ప్రకటించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీ వెళ్ళి మరోసారి వివిధ శాఖల కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాన్ని వివరించనున్నారు.

## బీఆర్‌ఎస్ నిరసన సభలో విచిత్ర సంఘటన..

### తాటికొండ రాజయ్య పంచలోకి తొండ...!



ఇయ్యాల్టి న్యూస్, పాలకుర్తి, అక్టోబర్ 4: బీఆర్‌ఎస్ రైతు రుణం ధర్నాలో ఒక విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పంచలోకి తొండ జొరబడింది. పంచ నుండి షర్ట్‌పైకి పాకి కాసేపు సభ వేదిక వద్ద చుక్కలు చూపించింది. దీంతో ఆ ప్రాంతమంతా నవ్వులు పువ్వులు కురిపించింది. ఆ తొండలు తనను ఏం చేయలేవన్న రాజయ్య, దాన్ని తీసి బయట పారేయడంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో పాలకుర్తి నియోజకవర్గం పరిధిలోని తొర్రూరులో రైతు రణం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు తోపాటు, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, బీఆర్‌ఎస్ ఎంఎల్సీ లు, పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ప్రసంగిస్తున్న సమయంలో ఈ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. స్టేజీపై రాజయ్య మాట్లాడుతుండగా, ఓ తొండ దూసుకొచ్చింది. మాట్లాడుతున్న రాజయ్య దోతీ పైకెక్కి, షర్ట్ లోపలికి చొరబడింది. ఓ చేతితో మైక్ పట్టుకున్న రాజయ్య, మరో చేతితో తొండను షర్టుతో అదిమి పట్టుకున్నారు. పక్కనే ఉన్న బీఆర్‌ఎస్ శ్రేణులు రాజయ్య షర్ట్ బటన్స్ విప్పి కండువాతో తొండను బంధించి, పక్కన విసిరేశారు. ఇది ప్రభుత్వ కుట్ర అంటూ కాసేపు నవ్వులు పూయించారు.

# కొనసాగుతోన్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే

## వివరాలు ఏం అడుగుతున్నారంటే..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4: రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు సర్వే కొనసాగుతోంది. ప్రతి నియోజకవర్గంలో ఒక వార్డు, రెండు గ్రామ పంచాయితీలను ఎంపిక చేసుకొని వివరాలు నమోదు చేస్తున్నారు. బృందాలుగా విడిపోయిన అధికారులు ప్రజలతో మాట్లాడి వారి వివరాలు రిజిస్టర్ చేస్తున్నారు.

**అధికారులు ఏం అడుగుతున్నారంటే ?**

ఫ్యామిలీలో మహిళను యజమానిగా గుర్తిస్తూ సర్వే సాగుతోంది. కుటుంబంలో ఎవరెవరు ఉంటున్నారు. ఎన్ని ఇళ్లు ఉన్నాయి. ఎన్ని ఫ్యామిలీలు ఉంటున్నాయి. చదువుకుంటున్న వాళ్లు ఎంతమంది కుటుంబ పెద్ద ఏం పని చేస్తున్నారు. రేషన్ కార్డు ఉందా, ఆధార్ కార్డులో ఏమైనా తప్పులు ఉన్నాయా.. లేకుంటే సరిచేయాల్సినవి ఏమైనా ఉన్నాయా ఇలా అన్నింటిపై ఆరా తీస్తున్నారు. వీటితోపాటు పెళ్లి అయిన ఆడపిల్లలను ఉంటే రేషన్ కార్డు నుంచి తొలగించడం, కొత్తగా పెళ్లై ఉంటే కొత్త కార్డు ఇచ్చే ఏర్పాటు చేయడం లాంటివి కూడా చేస్తున్నారు. ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. ఏ విషయాలు దాచొద్దని అలా చేస్తే భవిష్యత్‌లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు సూచిస్తున్నారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన అప్లికేషన్‌లో ఉన్న ఫార్మాట్ ప్రకారం దఖాస్తు నింపుతున్నారు. ఫ్యామిలీ మెంబర్స్ ఫోటోలు తీస్తున్నారు.ఈ నెల ఏడుతో ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేయాలని అధికారులకు గడువు ఇచ్చారు. అందుకే బృందాలుగా విడిపోయి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సర్వే చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ప్రజల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. దాని ఆధారంగా డిజిటల్ కార్డు జారీ చేయనున్నారు.

**కార్డు ద్వారా ఏ సేవలు అందుతాయంటే?**

ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమల్లోకి వస్తే మాత్రం అదే రేషన్ కార్డు, అదే ఆరోగ్య శ్రీ కార్డు, అదే ఉచిత బస్ పాస్, అదే రైతు బీమా కార్డు, అదే విద్యార్థులకు ఫీజురియెంబర్స్‌మెంట్ కార్డు అవుతుందన్నారు రేవంత్. ఒక్క క్లిక్‌తో ఒక ఫ్యామిలీ సమస్త సమాచారం అధికారుల వద్ద ఉంటుందని అన్నారు. ఏ శాఖ ఏ అవసరం కోసమైనా ఈ సమాచారన్ని వాడుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.

## హైడ్రా కూల్చివేతలపై హైకోర్టులో కేఏ పాల్ పిటీషన్..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 4 :హైదరాబాద్ లోని చెరువులు, నాళాలు ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. గత రెండుమూడు నెలలుగా హైడ్రా అంశం తెలంగాణ రాజకీయాల్లో రచ్చరేపుతోంది. అయితే, తాజాగా హైడ్రా కూల్చివేతలపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. తక్షణమే హైడ్రా కూల్చివేతలను నిలిపివేయాలని పిటీషన్ లో పేర్కొన్నారు. పాల్ పిటీషన్ పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. హైడ్రాకు చట్టబద్దత కల్పించిన తరువాతే యాక్షన్ మొదలు పెట్టాలని పార్టీ ఇన్ పర్సన్ గా కేఏ పాల్ కోర్టులో వాదనలు వినిపించారు. అక్రమ కట్టడాలు కూల్చివేతలకు 30 రోజులు ముందే నోటీసులు ఇవ్వాలని పిటిషనర్ పేర్కొన్నారు. జీవో నెం.99పై స్టే విధించాలని, వెంటనే హైడ్రా కూల్చివేతలను నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పాల్ కోర్టును కోరారు. కోర్టు స్పందిస్తూ.. ఇప్పటికిప్పుడు హైడ్రా కూల్చివేతలు ఆపలేమని స్పష్టం చేసింది. కోర్టు ప్రతివాదులు అయిన హైడ్రా, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు పంపింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 14వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

## పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన



### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 4: భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ తిరుమలనగర్ లో రూ. 7 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తోన్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## వరంగల్ లో ఘోరం.. ఇద్దరు బాలికలపై ఐదుగురు యువకుల రేప్



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 4 : వరంగల్ లో దారుణం జరిగింది. పునారావాస కేంద్రం నుంచి పారిపోయిన ఇద్దరు బాలికలపై ఐదుగురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో బాలికల కోసం ఓ ప్రైవేట్ సంస్థ పునరావాస కేంద్రం నిర్వహిస్తోంది. జనగామ ప్రాంతానికి చెందిన బాలిక (14) మూడు నెలల నుంచి, మల్కాజిగిరికి చెందిన బాలిక (15) సెప్టెంబర్ 18 నుంచి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. ఇద్దరికీ తల్లిదండ్రులున్నా వేర్వేరు కారణాలతో అక్కడ చేర్పించారు. అయితే, కేంద్రంలో బాలికల మధ్య స్నేహం కుదిరి అక్కడి నుంచి వెళ్లిపోవాలని పథకం వేశారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 24న కిటికీ నుంచి దూకి పారిపోయారు. విషయం తెలుసుకున్న నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సైదాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇద్దరు బాలికలు గత నెల 24వ తేదీన రాత్రి 8 గంటలకు జనగామ చేరుకున్నారు. బాలికల్లో ఒకరు బస్టాండ్ సమీపంలో ఉన్న పాన్ షాప్ నిర్వాహకుడు సాయిదీప్ దగ్గర ఫోన్ తీసుకుని తనకు పరిచయమున్న నాగరాజుకు ఫోన్ చేసింది. అతను వచ్చి ఆశ్రయం కల్పిస్తానంటూ తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బస్టాండ్ దగ్గరే ఒంటరిగా ఉన్న మరో బాలికను గమనించిన సాయిదీప్.. ఆశ్రయం కల్పిస్తానని పక్కనే ఉన్న బేకరీకి తీసుకెళ్లాడు. అక్కడ సాయిదీప్, బేకరీ నిర్వాహకుడు రాజు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. తాను తీసుకెళ్లిన బాలికను నాగరాజు 25వ తేదీన ఉదయం తీసుకొచ్చి బస్టాండ్ వద్దే వదిలేశాడు.బాలికల విషయం తెలుసుకున్న సాయిదీప్, రాజుల స్నేహితులు అఖిల్, రోహిత్‌లు హైదరాబాద్ తీసుకెళ్తామంటూ.. కారులో వేర్వేరు ప్రాంతాల్లో తిప్పుతూ లైంగిక దాడికి పాల్పడి తిరిగి బస్టాండ్ దగ్గరే వదిలిపెట్టారు. పోలీసులకు ఈ బాలికలు కనిపించడంతో అదే రోజు సైదాబాద్ తీసుకొచ్చి పునరావాస కేంద్రంలో అప్పగించారు. వారు భరోసా కేంద్ర నిపుణులను పిలిపించి కౌన్సెలింగ్ ఇప్పించగా.. బాలికలు తమపై లైంగిక దాడి జరిగిందని తెలిపారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐదుగురు యువకులపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

### మానవత్వం చాటుకున్న జీఎంఆర్...

## దివ్యాంగుడి భవితకు భరోసా



ఇయ్యాల్టి న్యూస్, పటాన్ చెరు, అక్టోబర్ 4 : పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ సభ్యులను కోల్పోయి వెన్నుపూస గాయంతో ఉపాధి లేక.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగుడికి అండగా నిలిచారు. సొంత నిధులతో ఆటో అందించి తన ఉదారతను చాటుకున్నారు. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తన కుటుంబ సభ్యులను సైతం కోల్పోయాడు. తల్లితో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రమాదంలో వెన్నుపూసకు గాయం కావడంతో ఉపాధి లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. స్వయం ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను విజ్ఞప్తి చేయగా..వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ రూ. 3 లక్షల సొంత నిధులు వెచ్చించి ఆటో కొనుగోలు చేశారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా విష్ణువర్ధన్ రెడ్డికి ఆటో అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని వికలాంగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. గతంలో దేశంలోని మొట్టమొదటిసారిగా నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల కోసం 400 స్కూటీలు అందించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెలిమల పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం.. ప్రత్యేక సిట్ ఏర్పాటుకు ఆదేశాలు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 4 : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై స్వతంత్ర బృందంతో విచారణ జరిపించడం మంచిదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఐదుగురు సభ్యులతో దర్యాప్తు బృందం ఏర్పాటు చేయాలని జస్టిస్ బీఆర్ గవాయి తెలిపారు. ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారితో సిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బృందాన్ని సీబీఐ డైరెక్టర్ సూపర్ వైజ్ చేయాలన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం కోట్లాది భక్తులకు సంబంధించిన అంశమని.. ఇందులో రాజకీయ డ్రామా వద్దని సుప్రీంకోర్టు కోరింది. తిరుపతి లడ్డూ వివాదంపై శుక్రవారం ఉదయం జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం (సిట్)ను కొనసాగించాలా? లేదా ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా అన్న అంశంపై కేంద్రం తరఫున అభిప్రాయం చెప్పాలని గత విచారణలో సుప్రీంకోర్టు అడిగిన దానికి ఆయన బదులిచ్చారు. లడ్డూ వ్యవహారంలో ఆరోపణలు నిజమైతే అది ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఈ కేసు విచారణకు సిట్ విచారణ ఒక్కటే సరిపోదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి పర్యవేక్షణ ఉండటం మంచిదని తెలిపారు..

## మియాపూర్ సాఫ్ట్?వేర్ ఇంజనీర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు..హంతకుడు ఎవరంటే..?



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 4 :హైదరాబాద్ నగరంలోని మియాపూర్ దీప్తి శ్రీనగర్ లోని సాఫ్ట్?వేర్ ఇంజనీర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్పందన మాజీ ప్రియుడే హత్య చేసినట్లు తెలింది. మియాపూర్ సీబీఆర్ ఎస్టేట్లో స్పందన హత్యకు గురైన తర్వాత సీసీటీ ఫుటేజ్ ఆధారంగా మర్డర్ చేసింది మందల మనోజ్ కుమార్ (బాలు) గుర్తించారు. అయితే, మనోజ్- స్పందన ఇద్దరు ఓ కంపెనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. ఎప్పటి నుంచో ఇద్దరు క్లాస్ మేట్స్ కావడంతో స్పందనపై మనోజ్ ఇష్టం పెంచుకున్నాడు. మధ్యలో తనకు పెళ్లి కావడంతో మనస్థాపానికి గురైన మనోజ్(బాలు).. స్పందన భర్తతో వివాదాలు కావడంతో దూరంగా ఉంటున్న ఆమెపై నిందితుడు ప్రేమ పెంచుకున్నాడు. ఇక, తనను ప్రేమించమంటూ పలుమార్లు స్పందనపై మనోజ్ ఒత్తిడి చేశాడని పోలీసుల విచారణలో తేలింది.ఇక,స్పందన తన ప్రేమను తిరస్కరించడంతో తట్టుకోలేక పోయినా మనోజ్ (బాలు).. తనను పట్టించుకోకుండా ఇతరులతో స్పందన స్నేహంగా ఉండటం చూసి తట్టుకోలేక పోయిన మనోజ్.. ఆమెపై పగను పెంచుకున్నాడు. ఇక, సీబీఆర్ ఎస్టేట్ వాళ్ళు ఉన్న అపార్ట్మెంట్లకు చొరబడి స్క్రూ డ్రైవర్, బండరాయితో ఆమె మొహంపై దాడి చేసి హత్య చేశాడు. కాగా, కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు మనోజ్ చంపినట్టుగా గుర్తించారు. అతడ్ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.

### రేవంత్ రెడ్డి మొనగాడు కాదు..

## మోసగాడు అని తేలిపోయింది

### హరీశ్ రావు



ఇయ్యాల్టి న్యూస్, మహబూబాబాద్, అక్టోబర్ 4 : పది నెలల ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదు.. ఆయన మొనగాడు కాదు మోసగాడు అని తేలిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రైతు ధర్నాలో హరీశ్ రావు పాల్గొని ప్రసంగించారు. రుణమాఫీ చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది. కొమరెల్లి మల్లన్న, యాదాద్రి, భద్రాద్రి, సమ్మక్క %-% సారలమ్మ మీద ఒట్టు పెట్టి మొనగాడు లెక్క మాట్లాడిండు. కానీ ఇప్పుడు ఆయన మోసగాడు అని తేలిపోయింది. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి అన్ని చేస్తా అన్నాడు. ఇప్పుడు సప్పుడు లేదు. మొత్తం రుణమాఫీ అయ్యింది రాజీనామా చేయ్ హరీష్ రావు అని సవాల్ విసిరిండు. మరి రుణమాఫీ అయితే ఇంత మంది రైతులు ధర్నాకు ఎందుకు వచ్చారు..? పాలకుర్తి మండలంలోనే 4314 మందికి రుణమాఫీ కాలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.రాష్ట్రంలో 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ అయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పారు. మిగతా వారికి కాలేదు అన్నడు. చెప్పిన 22 లక్షల మందిలో కూడా కొందరికి పూర్తిగా రుణమాఫీ కాలేదు. రకరకాల కారణాలతో రుణమాఫీ ఆపే ప్రయత్నం చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. 31 సాకులు పెట్టి రుణమాఫీ ఎగబెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. రేవంత్ మోసగాడు అని రైతులు, ప్రజలు అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

## ఆదాయార్జన శాఖలపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష..

### ఆదాయం పెంచేలా చూడండి..!




ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 4 : ఆదాయార్జన శాఖలపై ఫోకస్ పెట్టారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. శుక్రవారం ఉదయం నుంచి వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ వచ్చిన ఆయన.. మధ్యాహ్నం ఆదాయార్జన శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రభుత్వ ఆదాయం పెంచేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.. ఈ సందర్భంగా జీఎస్టీ వసూళ్లపై ఆరా తీశారు.. జీఎస్టీ ఎగవేత జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.. ఇక, జీఎస్టీ క్లైమ్‌ల విషయంలోనూ అధికారులు అలర్ట్‌గా ఉండాలన్నారు ముఖ్యమంత్రి.. గత ప్రభుత్వంలో ఎక్సైజ్, గనుల వంటి శాఖలను తమ సొంత ఆదాయాలను పెంచుకునేలా వ్యవహరించారని మండిపడ్డారు చంద్రబాబు.. ప్రజలకు ఇబ్బందుల్లేని పాలసీలతో అమలు చేస్తూనే.. ఆదాయం పెంచేలా చూడాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.. మరోవైపు.. ఆదాయార్జన శాఖల్లో ఉన్న లూప్ హోల్స్‌ను సరి చేసుకుంటే మరింత ఆదాయం వస్తుందని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## శ్రీ మహాలక్ష్మి దేవీగా జైస్వాల్ గార్డెన్ మైసమ్మ



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 4 : దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల వేడుకల్లో భాగంగా రెండవ రోజు హోమం, కుంకుమ అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్ గౌడ్, జి. ప్రసన్న ఆంజనేయులు, సి.యాదవ రెడ్డి, పి వెంకటేష్ గౌడ్, కె.దిలీప్ గౌడ్, పి శ్రీహరి చారి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఏ రామాగౌడ్, బి.మధుసూదన చారి, కె.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎటువంటి అపచారం జరగలేదు.. వదంతులను నమ్మకండి:టీటీడీ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 4: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల వేళ.. తిరుమలలో ఏదో జరిగిందనే ప్రచారం సాగుతోంది.. అయితే, దీనిపై క్లారిటీ వచ్చింది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. తిరుమల శ్రీవారి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిరోజైన ధ్వజారోహణం నాడు, ధ్వజస్తంభంపై గరుడ ధ్వజ పటాన్ని ఎగురవేసే తాలూకు కొక్కి విరిగిపోయిందని, ఇది అపచారమని కొన్ని ప్రసార మాధ్యమాల్లో, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వదంతులు వస్తున్నాయని.. కానీ, శ్రీవారి భక్తులు ఇటువంటి వదంతులు నమ్మవద్దని సూచించింది టీటీడీ.. సాధారణంగా బ్రహ్మోత్సవాల మునుపే ప్రతి ఒక్క వాహనాన్ని తనిఖీ చేసుకోవడం ఆనవాయితీ. ఏవైనా భిన్నమైన వస్తువులు ఉంటే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చడం సంప్రదాయమని పేర్కొంది.. అయితే, అందులో భాగంగానే భిన్నమైన ధ్వజపటం తాలూకు కొక్కిని అర్చకులు తొలగించి దాని స్థానంలో కొత్త దాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అంతలో దీనిని అపచారం జరిగినట్లుగా కొన్ని ప్రచార మధ్యమాలు ప్రసారం చేయడం దురదృష్టకరం అని కొట్టిపారేశారు.. తిరుమలలో ఎటువంటి అపచారం జరగలేదని, భక్తులు ఇటువంటి వదంతులు నమ్మవద్దని భక్తులకు తెలియజేస్తున్నాం అంటూ టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది..

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 05 అక్టోబరు 2024



# హర్యానాలో నేడే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్..ఈ నెల 8న ఫలితాలు..




ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 4: హర్యానా లోని 90 అసెంబ్లీ స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది. శనివారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. పోలింగ్ సిబ్బంది కూడా తమతమ పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్నారు. ఈ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

జమ్ముకశ్మీర్‌లో ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మొత్తం 90 స్థానాలకు మూడు విడతల్లో పోలింగ్ జరిగింది. సమస్యాత్మక ప్రాంతాలు ఉండటంతో విడతల వారీగా పోలింగ్ నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. ఆ మేరకు సెప్టెంబర్ 18న తొలి విడత, సెప్టెంబర్ 25న రెండో విడత, అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ నిర్వహించారు.

హర్యానాలో మాత్రం మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 8న ఓట్లు లెక్కించి రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.

# 22 ఏండ్ల పగ.. తండ్రిని ఎలా చంపాడో, అలాగే వ్యక్తిని చంపేసిన కొడుకు..




ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 4: 22 ఏళ్ల పగ, సరైన సమయం కోసం వేచి చూశాడు. తన తండ్రిని చంపిన వ్యక్తిని చంపాలని నిర్ణయించుకున్నాడు. చివరకు తన తండ్రిని ఏ విధంగా చంపాడో, అదే విధంగా సదరు వ్యక్తిని కొడుకు చంపేశాడు. ఈ ఘటన గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగింది. 30 ఏళ్ల యువకుడు, తన తండ్రిని చంపిన వ్యక్తిని ట్రక్కుతో తొక్కించి చంపేశాడు. తన పగ తీర్చుకునేందుకు 22 ఏళ్ల పాటు వేచి చూశాడు. నఖత్ సింగ్ భాటి(50) మంగళవారం సైకిల్‌పై వెళ్తుండగా వెనక నుంచి వచ్చిన ట్రక్కు అతడిని ఢీకొట్టింది. నఖత్ సింగ్ భాటీ అహ్మదాబాద్‌లో థాల్తేజ్ లోని ఓ కాలేనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. యాక్సిడెంట్ జరిగిన తర్వాత పారిపోయేందుకు ప్రయత్నించిన గోపాల్‌ని పోలీసులు పట్టుకున్నారు. రోడ్డుపై సీసీటీవీ ఫుటేజీ పరిశీలించగా, గోపాల్ ఉద్దేశపూర్వకంగానే నఖత్ సింగ్‌ని ఢీకొట్టి, ట్రక్కు అతడిపైకి ఎక్కించినట్లు తేలింది. విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తన పగ-ప్రతీకారం గురించి గోపాల్ పోలీసులకు చెప్పాడు. తన తండ్రి హత్యకు ప్రతీకారం తీర్చుకునేందుకే పక్కా ప్లాన్‌తో హత్య చేశాడని తేలింది. 2002లో రాజస్థాన్ జైసల్మీర్‌లో గోపాల్ తండ్రి హరిసింగ్ భాటిని ట్రక్కుతో ఢీకొట్టి హత్య చేశారు. ఈ కేసులో నఖత్ సింగ్‌తో పాటు అతడి నలుగురు సోదరుల ప్రమేయం ఉంది. వీరికి ఏడేళ్ల శిక్ష విధించబడింది. అప్పటి నుంచి తండ్రిని హత్య చేసిన నఖత్ సింగ్‌పై గోపాల్ పగ పెంచుకున్నారు. ఎలాగైనా చంపాలని భావించాడు. ఈ హత్య కోసమే గోపాల్ గత వారం రూ. 8 లక్షలతో పికప్ ట్రక్ కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ట్రక్కు కోసం రూ. 1.25 లక్షలు డౌన్ పేమెంట్ చెల్లించాడు. నఖత్‌ని చంపేందుకు అతడి ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహించాడు. పోలీసులు గోపాల్ మొబైల్ వివరాలు పరిశీలించడంతో ఈ విషయం తేలింది.



# కాల్పులు జరిగిన చోటే ట్రంప్ మరో సభ..

## బట్లర్‌కు వస్తున్నా అంటూ పోస్టు

ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 4: అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇటీవలే తనపై దాడి జరిగిన పెన్సిల్వేనియాలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా పెన్సిల్వేనియాలో మరో సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం బట్లర్ కు వస్తున్నానంటూ తనపై కాల్పులు జరిగినప్పటి ఫొటోను ట్రంప్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ట్రంప్ ట్వీట్‌పై ప్రపంచ కుబేరుడు, స్పేస్ ఎక్స్ బాస్ ఎలాన్ మస్క్ స్పందించారు. ట్రంప్‌కు మద్దతుగా ఆ సభకు తాను కూడా హాజరవుతానని ప్రకటించారు. జూలై 13న అమెరికాలోని పెన్సిల్వేనియాలో చేపట్టిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ట్రంప్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఓ ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ వేదికపై మాట్లాడుతూ తనకు కుడివైపున ఉన్న ఓ అక్రమ వలసదారుల గణాంకాలకు సంబంధించిన చార్ట్‌ను చూపిస్తూ అటు వైపు తల తిప్పారు. ఆ తర్వాత దుండగుడు కాల్పులు జరపగా బుల్లెట్ ట్రంప్ చెవిని తాకింది. ఒక వేళ ట్రంప్ అటువైపు తిరగకుంటే బుల్లెట్ నేరుగా తలలోకి దూసుకెళ్లేది. ఇక ఈ కాల్పుల ఘటనలో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరే ప్రాణాలు కోల్పోయారు.

# ఐఏఎస్ అవతారమెత్తిన యువతి..పూజాఖేద్కర్‌లా బిల్డప్.. సీన్ కట్ చేస్తే..!



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 4: యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(సీఎస్ఈ)లో విఫలం కావడంతో ఒక యువతి నకిలీ ఐఏఎస్ అవతారమెత్తింది. స్పూఫ్ కాల్స్ ద్వారా అధికారులను బెదిరించి లగ్జరీ అనుభవించాలని ఎత్తుగడ వేసింది. కానీ పాపం పండి కటకటాల పాలైంది. ఈ ఘటన గ్రేటర్ నోయిడాలో చోటుచేసుకుంది. జోయా ఖాన్ అనే యువతి యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌లో ఫెయిల్ అయింది. దీంతో ఆమె నకిలీ ఐఏఎస్ అవతారమెత్తి.. దర్జాగా తిరిగాలని ప్రణాళిక వేసింది. దీంతో దుబాయ్ నుంచి వచ్చిన సర్వర్‌ను ఉపయోగించి స్పూఫ్ కాల్ ద్వారా పోలీసు అధికారులను బెదిరించి ఆయా పనులు చక్కబెట్టేస్తోంది. ఇలా నోయిడా, గురుగ్రామ్, మీరట్‌లో పోలీస్ ఎస్కార్ట్‌ను డిమాండ్ చేసింది. మగ గొంతుతో ఐఏఎస్, ఐపీఎస్ అధికారిలా బిల్డప్ ఇచ్చి బెదిరింపులకు దిగింది. అచ్చం.. మాజీ ట్రైనీ ఐఏఎస్ అధికారి పూజా ఖేద్కర్‌లా గొంతెమ్మ కోర్కెలు కోరింది. జోయా ఖాన్.. పోలీసు అధికారులనే కాదు.. సామాన్య ప్రజలను కూడా ఇలానే బెదిరించినట్లు తేలింది. కొన్ని రోజుల క్రితం నోయిడాలోని సెక్టార్ 142 పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకి జోయా ఖాన్ ఫోన్ చేసి బెదిరించినట్లు సమాచారం. సీనియర్ పోలీసు అధికారిగా నటించి తనకు అనుకూలంగా కేసును వాదించాలని ఆమె ఎస్‌హెచ్‌వోపై ఒత్తిడి తెచ్చింది. మరో సందర్భంలో అభిషేక్ జైన్ అనే వ్యక్తికి అవినీతి నిరోధక బ్యూరో నంబర్ నుంచి కాల్ చేసి బెదిరించింది. ఈ కేసులో వాదిస్తే తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపిస్తానని జోయా ఖాన్ బెదిరించింది. మొత్తానికి పోలీస్ అధికారులకు అనుమానం వచ్చి ఆరా తీయగా.. జోయా ఖాన్ భండారం బయటపడింది. దీంతో జోయా ఖాన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



### పాపం.. అదే తనకు

# చివరి రోజు అవుతుందని అనుకోలేదో ఏమో!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 4: మన జీవితం ఎప్పుడు మన కంట్రోల్ లో ఉండదు.. ఏ నిమిషం ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. మనం ఒక్కటి ఊహించుకుంటే మరోకటి జరుగుతుంది. ఎప్పుడు ఉంటామో పోతామో కూడా చెప్పలేం.. ఇప్పటి వరకు మనతో ఉన్న వారు హఠాత్తుగా ప్రాణులు కొల్పోయిన సందర్భాలు మనం ఎన్నో చూసుంటాం.. అందుకే పెద్దలు చెబుతూ ఉంటారు.. ఈ క్షణాన్ని మాత్రమే ఎంజాయ్ చేయాలంటారు. రేపు అనేదాని గూర్చి అసలు ఆలోచించదంటారు.. పడుకున్నప్పుడు గుండె ఆగిపోవచ్చు లేకపోతే ఏదో పురుగు కరిచి చనిపోవచ్చు, నడుస్తుంటే కిందపడి చనిపోవచ్చు ఇలా ఎప్పుడు ప్రాణాలు పోతాయో కూడా చెప్పలేని జీవితం మనది..తాజాగా ఓ విషాద ఘటనను చూస్తే మనిషి చావు ఇలా కూడా వస్తుందా అని అనుకుంటాం.. బతుక బండి మీద ఓ వ్యక్తి ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన ఒడిషాలో చోటుచేసుకుంది. ఓ విధి వ్యాపారి రోజులానే తన టీవీఎస్ బండిపైన తినుబండారాలు అమ్ముకుంటున్నాడు. అయితే వర్షం వస్తుందని ఓ షాపు ముందు ఆగాడు ఆ వ్యాపారి..వర్షం తగ్గిన తర్వాత పోద్దామని అనుకోగా గుండెలో నొప్పిగా అనిపించింది. దీంతో అతను తన వెంట తెచ్చుకున్న బాటల్ తీసుకొని నీళ్లు తాగాడు. ఆ తర్వాత నొప్పి ఇంకా ఎక్కువైంది. నొప్పి ఇంకా విషమంగా ఉండడంతో గుండె ఆగిపోయింది. రోజు బతుకు లాగించిన బతుకు బండి మీదనే ప్రాణలు వదలడం అందరీన్నీ కలిచివేసింది. మొదట అతన్ని చూసిన వారు బండిమీద నిద్రపోతున్నాడని అనుకున్నారు. అటుగా వెళ్తున్నవారికి అనుమానం వచ్చి దగ్గరికి వెళ్లి చూడగా వ్యక్తి ప్రాణాలు కోల్పోయి ఉన్నాడు. ప్రస్తుతం దీనికి సంబందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దానిపై నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. మనిషి జీవితం ఎప్పుడు ఏం జరుగుతుందో ఎప్పుడు ఎవరు ఊహించలేరని కామెంట్లు చేస్తున్నారు. అందుకే మనిషి ప్రతీ నిమిషాన్ని అస్వాదించాలని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

# టేకాఫ్‌కి ముందు విమానంలో పొగలు.. ఫ్లైట్ లో142 మంది ప్రయాణికులు..




ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, అక్టోబర్ 4: శుక్రవారం ఉదయం తిరువనంతపురం విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పింది. ఇక్కడ అకస్మాత్తుగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో పొగ వ్యాపించాయి. విమానంలో అలారం మోగింది. దీంతో టేకాఫ్‌కు ముందే విమానాన్ని ఆపి వెనక్కి తీసుకొచ్చారు. ఈ విమానం తిరువనంతపురం నుంచి మస్కట్‌కు 142 మంది ప్రయాణికులతో బయలుదేరాల్సి ఉంది. న్యూస్ ఏజెన్సీ ప్రకారం%ా% ఈ సంఘటన ఈ రోజు ఉదయం 10:30 గంటలకు జరిగింది. ఇక్కడ ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ విమానం టేకాఫ్ కు సిద్ధంగా ఉంది. ఇంతలో అకస్మాత్తుగా స్మోక్ అలారం (ఫ్లైట్ స్మోక్ అలారం) మోగింది. విమానంలో పొగలు కమ్ముకున్నాయి. టేకాఫ్ కి ముందే ఘటన జరగడంతో ప్రయాణికులు తప్పించుకుని.. ఊపిరి పీల్చుకున్నారు. ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ వర్గాల ప్రకారం.. అనుమానాస్పదంగా అనిపించగానే.. భద్రతను దృష్టిలో ఉంచుకుని, టేకాఫ్‌కు ముందు వెంటనే విమానాన్ని ఆపాలని నిర్ణయించారు. పైలట్ తెలివి ప్రదర్శించి టేకాఫ్‌కు ముందే విమానాన్ని నిలిపివేసి తిరిగి విమానాశ్రయానికి తీసుకొచ్చారు. దీని తరువాత, ప్రయాణీకులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ప్రయాణీకుల కోసం ప్రత్యామ్నాయ విమానాలను ఏర్పాటు చేస్తున్నట్లు విమానయాన సంస్థ పేర్కొంది. తద్వారా వారి ప్రయాణాన్ని ఎటువంటి ఇబ్బంది లేకుండా ముగించవచ్చని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి తెలిపారు.

# అధికారిక నివాసాన్ని ఖాళీ చేసిన కేజ్రీవాల్..


## ఆప్ నేత ఇంట్లోకి మకాం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 4: ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజ్రీవాల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. శుక్రవారం అధికారిక నివాసాన్ని ఖాళీ చేసి ఆప్ పార్టీ నేత ఇంట్లోకి మకాం మార్చారు. ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ నివాసాన్ని ఖాళీ చేసి లుటియన్స్ జోన్‌లోని కొత్త చిరునామాకు మారారు. కేజ్రీవాల్, తన భార్య సునీతా కేజ్రీవాల్, కుమారుడితో కలిసి కారులో ఇంటి నుంచి బయలుదేరారు. తల్లిదండ్రులు, కుమార్తె మరొక వాహనంలో కొత్త ఇంటికి వెళ్లారు. ఫిరోజ్‌షా రోడ్‌లోని పార్టీ సభ్యుడు అశోక్ మిట్టల్ అధికారిక నివాసానికి వెళ్లారు. ఈ ఇల్లు న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. పార్టీ కార్యక్రమాలకు, ప్రజలకు అందుబాటులో ఉంటుందన్న కారణంతో ఈ ఇల్లును కేజ్రీవాల్ కుటుంబం ఎంచుకుంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేజులో మార్చి 21న ఈడీ అధికారులు అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపించారు. సెప్టెంబర్ 13న సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆరు నెలల తర్వాత ఇంటికి చేరుకున్నారు. అనూహ్యంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఫిబ్రవరిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ఢిల్లీ ప్రజల మనసులు గెలుచుకున్నాకే తాను తిరిగి పదవిని చేపడతానని ఆయన

### మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు...

# ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి భద్రతా సమావేశం..!



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 4: పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి భద్రతా సమావేశాన్ని పిలిచి ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి దాడి తరువాత పెరిగిన శత్రుత్వాలపై హెూం మంత్రి, రక్షణ మంత్రి, విదేశాంగ మంత్రి, ఆర్థిక మంత్రి, జాతీయ భద్రతా సలహాదారుతో కూడిన కమిటీతో పాటు ప్రధాని చర్చించారు. దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారతదేశం అన్ని పార్టీలను కోరింది. మధ్యప్రాచ్యంలో యుద్ధం చమురు, పెట్రోలియంలతో పాటు దాని ఉత్పత్తుల వాణిజ్య షిప్పింగ్, సరఫరా గొలుసులపై ప్రభావం చూపుతుందని కూడా సమావేశంలో చర్చించారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఎర్ర సముద్రంతోపాటు ఏడెన్ గల్ఫ్ లోని కీలక మార్గాల్లో విస్తృత వాణిజ్య అంతరాయాలకు భారతదేశం సిద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
04
శనివారం 05 అక్టోబరు 2024

చూసి ముర్వాలే

## హీరో నాగార్జున పిటిషన్‌పై విచారణ వాయిదా..




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు అక్కినేని నాగార్జున న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గురువారం నాంపల్లి మనోరంజన్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. నాగార్జున పిటిషన్ పై శుక్రవారం న్యాయస్థానం విచారణ చేపట్టాల్సి ఉండగా వాయిదా పడింది. న్యాయమూర్తి సెలవులో ఉండడంతో విచారణ సోమవారానికి వాయిదా పడింది. నాగార్జున పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టనున్నారు.ఇదిలా ఉంటే.. కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఇప్పటికే టాలీవుడ్‌లోని స్టార్ హీరోల నుంచి చిన్న ఆర్టిస్టుల వరకు మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టారు. తాజాగా నాగార్జున రెండో కొడుకు అక్కినేని అఖిల్ సోషల్ మీడియా వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ చేసిన నిరాధారమైన, హాస్యాస్పదమైన ప్రకటనలు అసభ్యకరంగా, జుగుప్సాకరంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రజా సేవకురాలిగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఆమె ప్రవర్తించిన తీరు సిగ్గుచేటు, క్షమించరానిదని అన్నారు. కుటుంబ సభ్యుడిగా, సినీ వర్గాల్లో సభ్యుడిగా తాను మౌనంగా ఉండనని అన్నాడు. ఇది ఎంత మాత్రం క్షమించరానిదని అన్నారు.



## దిశాపటానీ లేటెస్ట్ బికినీ ఫోటోలు..యాడ్ కోసం మరీ బోల్డ్‌గా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4:ఇంటర్నేషనల్ క్లాతింగ్ బ్రాండ్ అంబాసిడర్ గా దిశా పటానీ వర్క్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆవిడ ఆ బ్రాండ్ డ్రస్ లో లేటెస్ట్ ఫోటోలు దిగారు.




## బాక్సాఫీస్ వద్ద దేవర దూకుడు..
### వారం రోజుల్లో ఎంత కలెక్ట్ చేసిందంటే?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన మూవీ దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీలో ఎన్టీఆర్ డ్యూయర్ రోల్‌లో అదరగొట్టారు. ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. ఈ మూవీ తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా 172 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఏడు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా రూ.405 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టినట్లు చిత్ర బృందం వెల్లడించింది.ఈ మూవీకి దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ కలెక్షన్ల వర్షం కురుస్తోంది. ఇదే జోరును కొనసాగిస్తే దసరా వరకు ఈ చిత్రం రూ.500 కోట్ల క్లబ్‌ను చేరుకోనుంది. ఇక నిన్న (గురువారం) సాయంత్రం పార్క్ హయత్ లో ఈ చిత్రానికి పనిచేసిన టెక్నీషియన్స్ తో పాటు డిస్ట్రిబ్యూటర్లకు మిక్కిలినేని సుధాకర్, నాగ వంశీ కలిసి పార్టీ ఇచ్చారు.బాలీవుడ్ ముద్దు గుమ్మ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించిన దేవర మూవీని రెండు పార్టులు తీస్తున్నారు. తొలి పార్టుకు మంచి స్పందన వచ్చింది. ఇక రెండో భాగం ఎప్పుడు విడుదల అవుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## పద్దతిగా కనిపిస్తూనే.. సీరియల్ విలన్ రుద్రాణి బికినీ షో..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: బ్రహ్మముడి సీరియల్ లేడీ విలన్ గా నటిస్తున్న రుద్రాణి అలియాస్ షర్మిత గౌడ ఫోటోలు నెట్టింట్లో రచ్చ రచ్చ చేస్తున్నాయి. స్టార్ మాలో ప్రసారం అవుతున్న బ్రహ్మముడి సీరియల్ టాప్ టీఆర్పీ రేటింగ్ తో దూసుకుపోతోంది. ఇక ఆ సీరియల్ లో లేడీ విలన్ గా నటిస్తున్న రుద్రాణి అలియాస్ షర్మిత గౌడ ఫోటోలు నెట్టింట్లో రచ్చ రచ్చ చేస్తున్నాయి. సీరియల్ లో విలన్ పాత్ర చేసినప్పటికీ పద్దతిగా ఎంతో అందంగా కనిపించే రుద్రాణి సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో ఏక్సపోజింగ్ తో రెచ్చిపోతుంది. ఎక్సపోజింగ్ అంటే మామూలు ఎక్సపోజింగ్ కాదు బికినీ షో.




## బతుకమ్మ, నవరాత్రి వేడుకల్లో తీన్మార్ శివజ్యోతి ..దండిగా అందాల ఆరబోత

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: యాంకర్ శివజ్యోతి అలియాస్ తీన్‌మార్ సావిత్రక్క బతుకమ్మ, దసరా శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొంటున్నారు. ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్స్‌టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి

## చిరంజీవి 'విశ్వంభర' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ప్రస్తుతం ఈ సినిమాలో రెండు సాంగ్స్? షూటింగ్ మినహా అంతా పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఇవి కూడా త్వరలోనే పూర్తి చేసి ఈ జనవరిలోనే సినిమాను దింపే సన్నాహాలు మేకర్స్ చేస్తున్నట్లుగా సమాచారం అందింది. ఇక మిగిలిన రెండు సాంగ్స్ ఏంటి అనేది చూసుకుంటే ఒకటి ఇంట్రో సాంగ్ కాగా.. మరోకటి ఐటమ్ సాంగ్ అని తెలుస్తుంది. మరోవైపు ఇప్పటికే డబ్బింగ్ పనులు మొదలు పెట్టిన ఈ సినిమా శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులకు రెడీ అవుతుంది.ఇప్పటికే సినిమా కోసం ఏకంగా 13 భారీ సెట్‌లతో ఓ ప్రత్యేక ప్రపంచాన్ని సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించబోతున్నాడు. త్రిష ,ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో ప్రధాన పాత్రల్లో కనిపింబోతున్నారు. ఈ సినిమాలో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్టుగా టాక్. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు.



## 'ది గోట్' బ్యూటీ మీనాక్షి చౌదరి.. స్టన్నింగ్ లుక్స్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 4: అందంగా ఉంటుంది నటన బావుంటుంది..అయినా కానీ మీనాక్షి చౌదరి పెద్దగా టైమ్ కలసిరాలేదు.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే గోట్ బ్యూటీ లేటెస్ట్ ఫొటోస్



PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : RR RATHNA, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.